BHARATH SAMACHAR DIGITAL

5, జనవరి 2024, శుక్రవారం భారత్ సమాచార్

ఖమ్మం బరిలో సోనియా గాంధీ ?



భారత్ సమాచార్, రాజకీయం : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కొత్త వ్యూహాలు రెడీ చేస్తోంది. దక్షిణాదిన పూర్తి పట్టు సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రాంతంలో బీజేపీతో పోలిస్తే కాంగ్రెస్సే బలంగా ఉంది. కర్నాటక, తెలంగాణలో స్వయంగా ఆ పార్టే అధికారంలో ఉండడం.. కేరళ, తమిళనాడులో కాంగ్రెస్ మిత్రపక్షాలు అధికారంలో ఉండడంతో ఆ పార్టీ సౌత్ నుంచి భారీగా సీట్లు రాబట్టాలని యోచిస్తోంది. ఏపీ నుంచి షర్మిల కాంగ్రెస్ లో చేరడం కూడా ఆ పార్టీకి మునపటి కన్నా కాస్త ఓటు బ్యాంకు పెరిగే అవకాశం ఉంటుంది.

దక్షిణాదిలో పార్టీ పట్టును మరింత పెంచేందుకు సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీచేయాలని కొంతకాలంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం కోరుతోంది. లీసెంట్ గానే తీర్మానం చేసి మరి హైకమాండ్ కు పంపించింది కూడా. దీంతో పోటీకి సోనియా సూత్రప్రాయంగా అంగీకరించారని సమాచారం. అయితే ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే దానిపై చర్చ జరగ్గా.. చివరకు ఖమ్మం నుంచి పోటీ చేస్తే పార్టీకి ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఈమేరకు రాష్ట్ర పార్టీ ముఖ్యులకు హైకమాండ్ నుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఖమ్మం పోటీ నుంచి పోటీకి సోనియా అంగీకరించారని, అందుకు తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించాలని సూచించారట.

మిగతా లోక్ సభ స్థానాల కన్నా ఖమ్మం నుంచి పోటీ వైపు మొగ్గు చూపడానికి పలు కారణాలున్నాయి. ఇక్కడి నుంచి పోటీ చేస్తే రెండు తెలుగు రాష్ట్రాల ఓటర్లలో కాంగ్రెస్ సానుకూలతను పెంచవచ్చు. ఖమ్మంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉంది. బీజేపీ ఇక్కడ అంతంత మాత్రమే. ఇక బీఆర్ఎస్ కూడా ఇక్కడ పెద్దగా ప్రభావం చూపే అవకాశాలు లేవు. ఇక్కడి నుంచి పోటీ చేస్తే సోనియా గెలుపు నల్లేరుపై నడకే అని అంటున్నారు. దీంతో పాటు సోనియా పోటీ వల్ల దక్షిణాదికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యమిస్తోందనే పాజిటివ్ వైబ్స్ ను ఓటర్లకు పంపవచ్చు. తద్వారా ఎక్కువ సీట్లు సాధించి బీజేపీకి చెక్ పెట్టాలని భావిస్తున్నారు.

మరికొన్ని కథనాలు...

> రంజాన్ వేళ.. కత్తులతో దాడి కలకలం

© 2024 Bharath Samachar